జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :221 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 22 ఏప్రిల్ 2025




# ఇటువైపు ఒక్కరే..అటువైపు ఎందరో...!?



**ఉదయం న్యూస్**

ఆంధ్ర ప్రదేశ్ 75ఏళ్ల వసంతాలను పూర్తి చేసుకుని 76లోకి అడుగుపెడుతోన్న రాష్ట్ర ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' రాజకీయ చరిత్ర ఆసక్తికరమైందే. ఒక సామాన్య మధ్య తరగతి రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి..నిరంతరాయంగా ఇన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగడం అంత ఆషామాషీ విషయం కాదు. ఆయనతోపాటు రాజకీయాలను ప్రారంభించిన వారందరూ దాదాపు రాజకీయంగా రిటైర్ అయ్యారు. కొందరు బలవంతంగా రాజకీయాల నుంచి నిష్క్రమణకు గురయ్యారు. అలా గురైనవారిలో మాజీ ఉపరాష్ట్రపతి 'ఎం.వెంకయ్యనాయుడు' ఒకరు. రాజకీయాలపై ఎంతో ఆసక్తి ఉన్నా, ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యలు లేకున్నా...'మోడీ' కుటిల రాజకీయాల వల్ల ఆయన రాజకీయంగా తెరమరుగయ్యారు. మరి కొందరు కాలధర్మం చెందారు. ఇప్పుడు రెండు తెలుగురాష్ట్రాలో 'చంద్రబాబు'కు సమకాలికులు ఎవరూ రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. ఇలా ఇన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగిన 'చంద్రబాబు'కు ఎంతో మంది మిత్రులు, ఆప్తులు, శిష్యులు ఉన్నా చాలా మంది ప్రత్యర్థులూ ఉన్నారు. రాజకీయ ప్రత్యర్థులుగా ఉండగా మరి కొందరు మాత్రం శత్రువులయ్యారు. అయితే..ఆయనను ఎవరు శత్రువుగా భావించినా..'చంద్రబాబు' మాత్రం వారిని రాజకీయ ప్రత్యర్థిగానే చూశారు. అలా ఆయన సుధీర్ఘ రాజకీయ జీవితంలో ప్రత్యర్థులుగా మారిన ప్రముఖులెవరో చూద్దాం.

**'నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి'**

'చిత్తూరు' జిల్లా నుంచి రాజకీయాలను ప్రారంభించిన 'చంద్రబాబు'కు తొలి ప్రత్యర్థి 'నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి'. కాంగ్రెస్‌లో 'చంద్రబాబు' మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయానికి వ్యతిరేకంగా చిత్తూరు జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా 'కుతూహలమ్మ'ను 'చంద్రబాబు' ఇండిపెండెంట్‌గా గెలిపించుకున్నారు. అప్పట్లో 'నల్లారి అమర్‌నాధ్‌రెడ్డి' అప్పటి ప్రధాని 'ఇందిరాగాంధీ'కి సన్నిహితుడంటారు. అటువంటి పరిస్థితుల్లో 'చంద్రబాబు' చేసిన పనిపై ఆగ్రహించిన ఆయన 'చంద్రబాబు'ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. అయితే..ఆ సస్పెండ్‌ను ఒకేరోజులో 'చంద్రబాబు' ఎత్తేయించుకున్నారు. 'చంద్రబాబు' రాజకీయానికి 'అమర్‌నాధ్‌రెడ్డి' తట్టుకోలేకపోయారంటారు. తరువాత.. 'అమర్‌నాధ్‌రెడ్డి' చనిపోయారు. తన తండ్రి మరణానికి 'చంద్రబాబే' కారణమని ఆయన తనయుడు 'ఉమ్మడి రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి అయిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి' 'చంద్రబాబు'తో వైరాన్ని పెంచుకున్నారు. 'చంద్రబాబు'పై పదే పదే యుద్ధానికి కాలు దువ్వేవారు. అయితే..ఆయనను చాలా సులువుగానే 'చంద్రబాబు' లొంగదీసుకున్నారు. చివరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిందనే వార్తలు వచ్చాయి. ఆ తరువాత కాంగ్రెస్ బలహీనపడడం, సమైక్యాంధ్ర కోసం చివరి బాల్ ఉందంటూ.. ఊరించి..ఊరించి ఉసూరమనిపించిన 'కిరణ్‌కుమార్‌రెడ్డి' రాజకీయంగా బలహీనపడిపోయారు. తరువాత ఆయన తమ్ముడు 'టిడిపి'లో చేరి ఎమ్మెల్యే కాగా..'కిరణ్' మొన్నటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గతంలో ఉన్న వైరాన్ని మరిచి 'చంద్రబాబు' 'కిరణ్'లు ఎన్నికల్లో పనిచేశారు. దీంతో..వీరి మధ్య ఉన్న వైరం మాసిపోయినట్లైంది.

**'కోట్ల,మర్రి,నాదెండ్ల, నేదురుమల్లి...!**

'ఎన్టీఆర్' 'టిడిపి'ని స్థాపించిన తరువాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన 'చంద్రబాబు' తరువాత తన మామ పార్టీలో చేరారు. అప్పట్లో 'ఎన్టీఆర్'కు కాంగ్రెస్ సహాయంతో 'నాదెండ్ల భాస్కర్‌రావు' వెన్నుపోటు పొడవడం..దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని మళ్లీ ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడంలో 'చంద్రబాబు' కాంగ్రెస్ నాయకులు 'కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి' వంటి మహామహులను ఎదుర్కొన్నారు. 1989 ఎన్నికల్లో 'టిడిపి' ఓడిపోయిన తరువాత ప్రతిపక్షనేతగా ఉన్న 'ఎన్టీఆర్' అసెంబ్లీకి రాకపోతే 'చంద్రబాబే' పార్టీని నడిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్లు అయిన 'కోట్ల', జనార్ధన్‌రెడ్డి,

మిగతా 2లో

## 'విజయసాయిరెడ్డి'ని నమ్మవచ్చా...?



**ఉదయం న్యూస్**

మద్యం కుంభకోణంలో వైకాపా మాజీ రాజ్యసభ సభ్యుడు 'విజయ్‌సాయిరెడ్డి' ఈరోజు సీఐడి విచారించింది. ఈ కేసులో సాక్షిగా హాజరైన ఆయన మద్యం కుంభకోణం గుట్టు విప్పాడని 'టిడిపి' అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. దీనిలో వాస్తవం ఏమిటో తెలియదు కానీ..ఆయన విలేకరులతో మాట్లాడిన తీరును చూసిన వారికి మద్యం కుంభకోణంలో సూత్రధారులను కాపాడడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు కనిపిస్తోంది. మద్యం కుంభకోణం మొత్తం 'కసిరెడ్డి' చుట్టూనే 'విజయసాయిరెడ్డి' తిప్పుతున్నారు. దీనిలో 'కసిరెడ్డి', 'మిధున్‌రెడ్డి'తో పాటుమరో ఇద్దరు కీలక సూత్రధారులని ఆయన చెప్పారు. 'కసిరెడ్డి' తనను మోసం చేశాడని,'కసిరెడ్డి' తెలివైన క్రిమినల్ అని, 'కసిరెడ్డి'కి తన బంధువుల సంస్థ నుంచి రూ.100కోట్ల లోన్ ఇప్పించానని, అయితే దానిలో రూ.60కోట్లకు వడ్డీ కట్టడం లేదని, 'కసిరెడ్డి' వల్ల తాను మోసపోయాయని ఆయన చెప్పారు. 'కసిరెడ్డి' వెనుక ఎవరున్నారో తనకు తెలియదని,' కసిరెడ్డి'ని దీని గురించి అడగాలని, ఆయనే తన వెనుక ఉన్న 'బిగ్‌బాస్' గురించి చెబుతారని అన్నారు. తనను నాలుగు ప్రశ్నలు అడిగారని, వాటికి తాను సమాధానాలు ఇచ్చానని చెప్పారు. 'జగన్' ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేసిన నిర్ణయం మద్యంపైనే అని, అది తన ఇంట్లోనే జరిగిందని ఆయన అన్నారు. తాను 'వైకాపా'లో నెంబర్ టూ కాదని, తన స్థానం 2వేలల్లో ఉందని, కోటరి తనపై 'జగన్'కు పితూరీలు చెప్పిందని, దాన్ని ఆయన నమ్మి దూరం పెట్టారని ఆయన

మిగతా 2లో



2లో..

## గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

**ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

2లో..


## 23న టెన్త్ ఫలితాల విడుదల



# మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి: ఏపీ మంత్రులు

అమరావతి: ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు.గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

> **ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు.**



## తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ

**స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం**

**చెక్కులు అందచేసిన కేంద్రమంత్రి పెమ్మసాని**



గుంటూరు: గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడం తో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. సోమవారం శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్లీ మొదటి నుంచి చేయాలని.. అప్పుడు ఆర్వోబి ఆగిపోతుందన్నారు. భవిష్యత్తులో ఆర్వోబీ కావాలంటే అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శంకర్ విలాస్ పై వంతెన డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఎట్టకేలకు పై వంతెన నిర్మాణం సాకారం కానుందని అన్నారు. ఈ సమయంలో కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని చెప్పారు. వ్యాపారులను రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. రెండేళ్ల లోపు పై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారు కూడా వంతెన నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. లక్షల మందికి ఉపయోగపడే పని జరుగుతున్నప్పుడు వ్యాపారులు సహకరించాలని అన్నారు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు తప్పవని అన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రయోజనం దృష్ట్యా పై వంతెనకు సహకరించాలని కోరారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

**ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల**

**సంతాపం తెలిపిన ప్రపంనేతలు**

**ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం**

2లో..



ఉదయం

# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం



ఖమ్మం: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు-పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.

నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థీవాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ -క్రై-మ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# 23న టెన్త్ ఫలితాల విడుదల

**విజయవాడ:** పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్, లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు- ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక మొబైల్ యాప్‌లలో అందుబాటు-లో ఉంటాయని పేర్కొన్నారు.

# చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

న్యూఢిల్లీ: బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24



క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఇటువైపు ఒక్కరే..అటువైపు ఎందరో...!?

రోశయ్య, నేదురుమల్లి' వంటి వారితో తలపడ్డారు.

**దగ్గుబాటి, లక్ష్మీపార్వతిలు...!**

1994లో టిడిపి ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన పరిణామాలతో 'చంద్రబాబు' ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 'చంద్రబాబు' తీరు నచ్చక అప్పటిదాకా ఆయన వెంట ఉన్న 'దగ్గుబాటి' 'లక్ష్మీపార్వతి'తో చేతులు కలిపి 'చంద్రబాబు'పై యుద్ధం ప్రకటించారు. అయితే..వీరిద్దరూ 'చంద్రబాబు' రాజకీయాలను నిలువరించలేకపోయారు. 'దగ్గుబాటి', 'లక్ష్మీపార్వతి' ఎన్ని విమర్శలు చేసినా..'చంద్రబాబు' స్పందించేవారు కాదు. దీంతో వాళ్లే అరిచి..అరిచి మెత్తబడేవారు.

**పిజెఆర్...!**

కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకని 1994 ఎన్నికల్లో ఆ పార్టీ నేతగా అచ్చు తెలంగాణ బిడ్డ 'పి.జనార్థన్‌రెడ్డి' పార్టీ నాయకుడిగా ఉండేవారు. అప్పట్లో 'పిజెఆర్' 'చంద్రబాబు'ను ముప్పుతిప్పలు పెట్టేవారు. 26 మంది ఎమ్మెల్యేలతో 'పిజెఆర్' అసెంబ్లీలో 'చంద్రబాబు'ను అడుగడుగునా.. అడ్డుపడేవారు. దీంతో 1999లో జరిగిన ఎన్నికల్లో 'పిజెఆర్'ను గెలనీయకూడదని 'చంద్రబాబు' పట్టుపట్టి..అప్పట్లో సీబీఐ డైరెక్టర్‌గా పనిచేసిన 'విజయరామారావు'ను 'పిజెఆర్'కు ప్రత్యర్థిగా నిలబెట్టారు. ఈ ఎన్నికల్లో 'విజయరామారావు' గెలుపొందారు. దీంతో..తనకు చికాకులు సృష్టించిన 'పిజెఆర్'ను ఓడించి 'చంద్రబాబు' ప్రతీకారం తీర్చుకున్నారనే సందేశం జనాల్లోకి వెళ్లింది.

**'వైఎస్సార్, మైసూరారెడ్డి, 'డి.శ్రీనివాస్'...!**

1999 ఎన్నికల్లో 'టిడిపి' మరోసారి గెలుపొందడంతో..అప్పట్లో 91 మంది ఎమ్మెల్యేలతో 'వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి' బలమైన ప్రతిపక్షనేతగా అవతరించారు. అప్పట్లో ఈ ఇద్దరు హోరాహోరిగా తలపడ్డారు. ఒకవైపు 'వైఎస్' ప్రశ్నలతో నిలదీస్తుంటే.. మరోవైపు 'మైసూరారెడ్డి' 'కౌల్ అండ్ షక్దర్' అంటూ, 'సురేష్‌రెడ్డి' పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ..'చంద్రబాబు'ను ఇబ్బందులు పెట్టేవారు. దానికి తోడు..అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న 'డి.శ్రీనివాస్' తనవంతు పాత్ర పోషించారు. వీరందరూ తన ప్రత్యర్థులైనా..వారితో చట్టబద్ధంగానే 'చంద్రబాబు' ప్రవర్తించారు.

**వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి**

2004 ఎన్నికల్లో 'టిడిపి' ఘోరంగా ఓడిపోయిన తరువాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా 'వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి' వ్యవహరించారు. అప్పట్లో



'వై.ఎస్' 'చంద్రబాబు' మాతృమూర్తిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు 'చంద్రబాబు'ను కుంగిపోయేలా చేశాయి. అయితే..'వై.ఎస్' అన్నమాటలపై అన్నివైపుల నుంచి విమర్శలు రావడంతో..ఆయన తరువాత వాటిని ఉపసంహరించుకున్నారు. ఐదేళ్ల 'రాజశేఖర్‌రెడ్డి' పాలన 'చంద్రబాబు'కు తీవ్ర ఇబ్బందులు సృష్టించింది. అప్పటి వరకూ తనకు ప్రత్యర్థులుగా వ్యవహరించిన వారు...కేవలం రాజకీయాలకే పరిమితం కాగా..తొలిసారి 'రాజశేఖర్‌రెడ్డి' కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగేశారు.

**'కెసిఆర్'...!**

తన వద్ద పనిచేసి..తాను మంత్రి పదవి ఇవ్వలేదనే కారణంతో 'తెలంగాణ' ఉద్యమాన్ని నిర్మించి..దాంతో ముఖ్యమంత్రి అయిన 'కె.చంద్రశేఖర్‌రావు' తీరు 'చంద్రబాబు'ను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. 'తెలంగాణ' ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని అసభ్యంగా 'కెసిఆర్' పలుసార్లు దూషించినా..చివరకు ఆయనతోనే మళ్లీ పొత్తు కుదుర్చుకున్నారు. ఈ పొత్తు..విఫలం కావడం..తరువాత..'కెసిఆర్' తెలంగాణకు ముఖ్యమంత్రి కావడంతో ఆయన మితిమీరిన అహంతో..'చంద్రబాబు'ను పదే పదే దూషించారు. అయితే..'చంద్రబాబు' మాత్రం ఆయనను ప్రత్యర్థిగానే చూశారు..తప్ప ఎప్పుడూ..పరిధి దాటలేదు. 'కెసిఆర్' ఒక్కరే కాదు..ఆయన తనయుడు 'కెటిఆర్' ఆయన అల్లుడు 'హరీష్‌రావు', ఆయన కుమార్తె 'కవిత'లు కూడా చులకనగా, వ్యంగ్యంగా 'చంద్రబాబు'ను ఎద్దేవా చేసినా..ఆయన మాత్రం తన శైలిలోనే వెళ్లారు.

**'జగన్మోహన్‌రెడ్డి'**

'చంద్రబాబు' సుదీర్ఘ రాజకీయ జీవితంలో..ఆయనను ఎక్కువగా ఇబ్బంది పెట్టింది...చివరకు జైలు పాలు చేసింది 'జగన్మోహన్‌రెడ్డే'. 'చంద్రబాబు'ను ఆగర్భ శత్రువులా భావించి 'జగన్' 'చంద్రబాబు'ను దెబ్బతీయడానికి పదే పదే యత్నించారు. ఈ ప్రయత్నాల్లో ఆయన ఒకసారి సక్సెస్ అయ్యారు. అయితే..ఆయన చేసిన కుటిల చేష్టల వల్ల 'చంద్రబాబు'కు మేలే చేసింది. 2014 ఎన్నికల్లో గెలుపు ముంగిట ఉన్న 'జగన్' 'చంద్రబాబు'ను తక్కువ అంచనా వేసి..దెబ్బతిన్నారు. అయితే 2019 ఎన్నికల్లో అన్నివైపుల నుంచి 'చంద్రబాబు'ను 'జగన్' ముఠా చుట్టేసింది. ఇలా చుట్టేయడానికి 'చంద్రబాబు' చేసిన తెలివి తక్కువ పనులే కారణం. అప్పట్లో 'జగన్' చేస్తోన్న అవాస్త ప్రచారాన్ని ఖండిరచకుండా..వాటిని ప్రజలు నమ్మరన్న ఉద్దేశ్యంతో..చూసీ చూడనట్లు..అతనో పిల్లనిబ్బి అన్నట్లు వ్యవహరించడం..మరోవైపు..తమతో విరోధం పెట్టుకుంటాడా.. అని మోడీ, షాలు చేసిన కుటిల చేష్టలతో చరిత్రలో చూడని పరాభవాన్ని 'చంద్రబాబు' చవిచూశారు. అయితే ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆయన పెద్దగా బాధపడలేదు కానీ..తరువాత 'జగన్' బృందం చేసిన చేష్టలతో..ఆయన కుమిలిపోయారు. అయితే..'జగన్' ముఠా చేస్తోన్న చర్యలను ఓ కంటకనిపెడుతూ..వారిని కోలుకోలేని విధంగా దెబ్బకొట్టేశారు 'చంద్రబాబు'. తన రాజకీయం ఎలా ఉంటుందో..'జగన్' అరాచకముఠాకు చూపించారు...అదోదే..'ప్రభాస్' సినిమాలో 'కోట శ్రీనివాసరావు' ఒక డైలాగ్ చెబుతాడు..'రౌడీయిజం... రాజకీయం ఒకటి కాదురా...? అంటూ..'జగన్' అరాచక బృందానికి ప్రతిపక్షహోదా కూడా దక్కని విధంగా పావులు కదిపారు. ఇప్పుడా రౌడీ బృందం...మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అంటూ..వీధి..వీధి తిరిగి ప్రాధేయపడుతున్నారంటే..దానికి 'చంద్రబాబు' వ్యూహ చతురతే కారణం. తన కెరీర్‌లో ఎందరో ప్రత్యర్థులను ఎదుర్కొని వారిపై కొన్ని సార్లు పైచేయి సాధించినా..ఒక్కోసారీ కిందపడ్డా..మళ్లీ పైకిలేవడం 'చంద్రబాబు'కే సాధ్యమైంది. వాస్తవానికి 'చంద్రబాబు' 'టిడిపి'లో కీలకమైన తరువాత..'టిడిపి' తరుపు నుంచి ప్రతిసారీ 'చంద్రబాబే' మొహమే..ముందుంటుంది. కానీ..ఆయన ప్రత్యర్థులు మాత్రం ఐదేళ్లకో..ఆరేళ్లకే మారిపోతూ ఉంటారు..సుదీర్ఘ రాజకీయ జీవితంలో..ఆయన ప్రత్యర్థులు ఆయన ముందు మరింత కాలం కొనసాగలేకపోయారు. అప్పట్లో కొన్నాళ్లు వై.ఎస్...ఇప్పుడు ఆయన తనయుడు 'జగన్'లు మాత్రమే..అంతో..ఇంతో.. ఆయనకు ఎదురు నిలుస్తున్నారు. అయితే..కెరీర్ చరమాంకంలో ఉన్న 'చంద్రబాబు'కు 'జగన్' నిబ్బీ బృందం తన సైకో చేష్టలతో సవాల్ విసురుతోంది. ఈ బృందానికి 'చంద్రబాబు' ఎలా మందేస్తాడో..చూడాలి.

# దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం!

తిరుమల:భక్తితత్పరులు అయినవారు నవవిధ భక్తిమార్గాల ద్వారా దైవాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ భక్తి విధానాల్లో దాస్యభక్తికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. అనంత శక్తులు తనలో దాగి ఉన్నా.. రామబంటుగా ఒదిగి ఉండటమే దాసాంజనేయుడికి ఇష్టం. ఆ పరమభక్తుడు పిల్లల దేవుడు, పెద్దల దేవుడు, అందరి దేవుడు. నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగి ఉండాలి. నిరంతరం స్వామి సేవలో తరిస్తూ ఇది తప్ప మరేదీ తనకు అవసరం లేదని ఆంజనేయుడు ప్రార్థించేవాడు. భవబంధచ్ఛిదే తస్మై స్పృహయామి న ముక్తయే భవాన్ ప్రభురహం దాస ఇతి యత విలుప్యతే'ఓ ప్రభూ! ఈ భవబంధాల నుంచి నన్ను విముక్తుడిని చేయదలిచితే చేయి. మోక్షాన్ని ప్రసాదించాలనుకుంటే, ప్రసాదించు. కానీ, నేను మాత్రం ఇవేవీ కోరుకోను. మీపై నా దాస్య భావనను మరిపించేదేదీ నాకు అవసరం లేదు' అని వినయంగా వేడుకుంటాడు హనుమ.పురాణాలను అనుసరించి హనుమ చిరంజీవి. నిరంతరం రామనామాన్ని జపిస్తుంటాడు. అంతేకాదు, ఎక్కడైనా రామనామం వినిపిస్తే చాలు.. అక్కడికి వెళ్లిపోతాడు. ఆనందబాష్పాలు నిండిన కండ్లతో, చేతులు జోడించి అక్కడే ఉంటాడు. రామకథా గానం చేస్తున్న భక్తుల సేవా సంకల్పాన్ని పవనసుతుడు మరింత బలపరుస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి.సురోవసురో వాప్యథ వానరో నరఃసర్వాత్మనా యః సుకృతజ్ఞముత్తమమ్‌భజేత రామం మనుజాకృతిం హరిం య ఉత్తరాన నయత్కోసలాన్దివమితి (భాగవతం)'సురులు గానీ, అసురులు గానీ, నరులు గానీ, వానరులు గానీ, మానవమాత్రునిగా ఈ లోకంలో అవతరించిన దేవాదిదేవుడైన ఆ శ్రీరామచంద్ర ప్రభువును ఆరాధించాలి. భక్తుడు ఆచరించే తృణమాత్రపు సేవనైనా ప్రేమతో స్వీకరించే ఆ స్వామిని సేవించడానికి కఠోర తపస్సులు ఆచరించ అవసరం లేదు. భగవంతుడు ప్రీతి చెందితే, తన భక్తుడికి సార్థకత చేకూరినట్టే. రామచంద్రుడు అయోధ్య వాసులందరికీ తన స్వధామాన్ని (వైకుంఠాన్ని) అనుగ్రహించాడు' అని పలికిన హనుమంతుడి మాటలు రామభక్తులకు కొండంత బలాన్నిస్తాయి.

# 'విజయసాయిరెడ్డి'ని నమ్మవచ్చా...?

చెప్పుకొచ్చారు. మొత్తం మీద మద్యం కుంభకోణంలో 'జగన్' ప్రమేయం గురించి నేరుగా చెప్పేందుకు 'విజయసాయిరెడ్డి ఇష్టపడడం లేదు. కుంభకోణం జరిగిందనే మాటను అంగీకరిస్తూనే దీనిలో 'జగన్' హస్తం లేదన్నట్లుగా..అంతా 'కసిరెడ్డే' చేసినట్లుగా చెప్పడానికి ఆయన తాపత్రయపడుతున్నారు. 'జగన్ గురించి తాను ఏమీ చెప్పలేదని ఎవరికో సిగ్నల్ పంపడానికి ఆయన తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కేసులో నుంచి 'జగన్'ను తప్పించి 'కసిరెడ్డి'ని, 'మిధున్‌రెడ్డి'ని ఇరికించాలనే ఎత్తుగడతో ఆయన ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు తనను 'జగన్'కు కోటరీ దూరం చేసిందని, 'సాక్షి'లో తనను తిట్టారని, 'సాక్షి'ని తానే ఏర్పాటు చేశానని చెప్పుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఆయన వ్యవహరించిన తీరు..గందరగోళంగా ఉంది. దేనికీ నేరుగా సమాధానాలు చెప్పకుండా తనకు తెలియదని, గుర్తు లేదని, మీడియాపై చిరాకుపడుతూ.. అసహనంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరికి మేలు చేస్తాయో..ఎవరికి కీడు చేస్తాయో..త్వరలో తేలుతుంది.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

న్యూఢిల్లీ: వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనెడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే

చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.

పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు.

జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం.

# ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి.

## నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలి.

**ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్, ( పాడేరు )**

జిల్లా ఇంచార్జ్ : ఐ.టి.డి. ఏ పాలక వర్గ సమావేశం వద్దకు నిరసన తెలిపిన ఆదివాసీ గిరిజన సంఘం,ఎస్.ఎఫ్. ఐ, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులను అడ్డుకున్న పోలీసులు.ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏజెన్సీ ప్రాంత స్థానిక ఆదివాసీలకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, పి.అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర డిమాండ్ చేశారు.గిరిజన సంఘం జిల్లా కార్యాలయం నుండి ఐ.టి.డి. ఏ వరకు నిరసన ర్యాలీ నిర్వహించగా, పోలీసులు మూడు చోట్ల అడ్డుకున్నారు. అయినా తోసుకుంటూ ఐ.టి.డి. ఏ వరకు ప్రదర్శన రాగా పోలీసులు అడ్డుకోవడం తో రోడ్ కు అడ్డంగా దిగ్బంధం చేశారు. ఫలితంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వద్దకు ప్రతినిధులు బృందం తీసుకొని వెళ్లి వినతిపత్రని అందించారు.మీడియా తో నాయకులు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్పోస్టులు భర్తీకి నిన్న రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మెగా డీఎస్సీ లో ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. 889 గిరిజన సంక్షేమ శాఖ పోస్టుల్లో ఆదివాసీలకు కేవలం 57 పోస్టు మాత్రమే ఆదివాసీలకు కేటాయించడం దారుణం. నోటిఫికేషన్ లో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపైస్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంవల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. సుప్రీంకోర్టురద్దు చేసిన నూరు




శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్దరణకు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారంచట్టబద్ధత కల్పిస్తామని ట్రైబల్ అడ్వాయిజరీ కౌన్సిల్ (టిఏసి) లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమశాఖ సిఫార్సుచేసింది.

కానీ ఏనాడు ఆదివాసులకు100% శాతం ఉద్యోగ రిజర్వేషన్కు చట్టబద్ధత గూర్చి ప్రస్తావన చేయలేదు. పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకుభద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడినది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్(1) (2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని తమ ప్రభుత్వం కాపాడాలి.ఆదివాసులకు ప్రత్యేక భాష సంస్కృతి ఉంది. ఆదివాసీ భాష రాని ఉపాధ్యాయులను ఏజెన్సీలో నియమించడం వల్ల ఆర్టికల్29,32 ఉల్లంఘించినట్లవుతుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికేతరులతో తమ ప్రభుత్వం కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుభర్తీ చేయడం వల్ల ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలవైపు మొగ్గుచూపుతున్నారు.1/70 చట్టం ప్రకారం స్థిర నివాసానికి అనుమతులు లేని వారు 2% శాతం మాత్రమే ఉన్న గిరిజనేతరులకు 95% పోస్టులుభర్తీచేయడం, 98 శాతం మంది వున్న ఆదివాసుల కోసం కేవలం 6 శాతం పోస్టులు మాత్రమే కేటాయించి భర్తీ చేయడం తగదు.తమ ప్రభుత్వం వెంటనే జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో పాటు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు భద్రతా, భరోసా కల్పించిఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ కి ఆర్డినెన్స్ తీసుకురావాలని, ఆదివాసీ గిరిజన సంఘం కోరుతుంది.ఈ క్రమంలో జిల్లా కార్యదర్శి పి. బాల్ దేవ్, జిల్లా అధ్యక్షుడు ధర్మాన పడల్,ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి జీవన్ , మరియు ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నీటి కుంటల నిర్మాణాలను చేపట్టండి

## ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

## లబ్ధిదారులకు పోసేషన్ సర్టిఫికెట్స్ అందజేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, ఏప్రిల్, 21 :-**

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపిడిఓ, ఎపిడీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఉపాధి హామీ, ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి హరిహర గోపాల్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి ప్రారంభం కాని నీటి కుంటలను గురువారం లోపు పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు.పంట నీటి కుంట్ల చుట్టూ కూరగాయల పెంపకం, క్యాటిల్ షెడ్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున...ఇన్లెట్, ఔట్లెట్ సరైన దిశలో ఉండే విధంగా టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ సలహా మేరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంట నీటి కుంటల నిర్మాణాల వల్ల లేబర్ బడ్జెట్ పెరిగి ఉపాధి వేతన దినసరి సరాసరి రేటు కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో ఫారం ఫాండ్స్ నిర్మాణాలకు అవకాశాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే నిర్మించిన పశువుల నీటి తొట్లలో ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు 26,276 పోసిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 8722 పంపిణీ చేయడం జరిగిందని ఇంకా పెండింగ్ లో వున్న 17,440 పోసిషన్ సర్టిఫికెట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, తాసిల్దార్లను ఆదేశించారు. బండి ఆత్మకూరు, మిడ్తూరు మండలంలో ఎక్కువ శాతం పోసేషన్ సర్టిఫికెట్స్ పంపిణీ పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన అందజేయాలన్నారు. పోసేషన్ సర్టిఫికెట్స్, ఆదాయ ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయడం ద్వారా ఇంకా అదనపు ఇళ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలను జూన్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న 893 ఆర్ఎల్, ఆర్సీ ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు స్వచ్ఛ ఆంధ్ర, హౌసింగ్ అంశాలపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలచే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు.ఈ నెల 25, 26వ తేదీలో భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ పర్యటించనున్న సందర్భంగా ముమ్మర ఏర్పాట్లు చేయాలని చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 14 మండలాల్లో 45 హ్యాబిటేషన్స్ లో ఉన్న చెంచుగూడెల ఓటర్ల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎలెక్ట్రోల్ రేషియో శాతం, ఫార్మ్స్ 6, 7, 8 దరఖాస్తులు, ఓటరు చనిపోతే ఏం చేయాలి ? ఓటరు షిఫ్టింగ్ అయితే ఏం చేయాలి ? ప్రాస్పెక్టివ్ ఓటర్ అంటే ఏంటి ? పిఎస్సీ, డిఎస్సీ అంటే ఏంటి అనే అంశాలపై బిఎల్ఓలకు తెలిసి ఉండాలన్నారు. అదే విధంగా బిఎల్ఓ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బిఎల్ఓలు, బిఎల్ఎ, బిఎల్ఎ సూపర్వైజర్లు కూడా హాజరు కావాలన్నారు. అదే విధంగా బిఎల్ఓలు ఎన్నికల అంశాలపై పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు.

డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

## సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా

## హెచ్చరికలను పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ,నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా..

వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తున్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుం టున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది. . దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు. వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు అందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చువుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు.

గోనెగండ్ల మండలం ఎర్రబాడు గ్రామ సర్పంచి, గ్రామ ప్రజలు, మా గ్రామంలో కరెంట్ ఆర్ డి ఎస్ పనుల ద్వారా కొత్త కరెంటు స్తంభాలు కొన్నింటిని ఏర్పాటు చేశారు, పాత కరెంటు స్తంభాలను కొన్నింటిని తొలగించలేదు, వీధిదీపాలను ఏర్పాటు చేయలేదు, పనులను ఆపేశారు, పనులను పూర్తి చేయించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కర్నూలు నగరంలోని 39 వ వార్డు మమతా నగర్ కాలనీవాసులైన, లక్ష్మీ, సరళమ్మ, ఖాజాబీ,సి మునెమ్మ, రాములు, తదితరులు మా మమతా నగర్ లో డ్రైనేజ్ సరిగా లేనందున రోడ్లపైకి మురుగనీరు ప్రవహిస్తూ నడవడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉన్నది కావున డ్రైనేజీ కాల్వలను రిపేరు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కర్నూలు నగరం బంగారు పేట నివాసి %వీ% దర్రెప్ప, నేను బీదవాడిని నా భార్య లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతున్నది, మా ఇంటిలో మరుగుదొడ్డి లేదు కావున దయతో మాకు మరుగుదొడ్డి ని మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

# ఆరో తరగతి ఏకలవ్య పాఠశాలలో సీట్లు భర్తీ నేటి నుంచి అడ్మిషన్లు ప్రారంభం హుకుంపేట ఏకలవ్య ప్రిన్సిపల్ సంతోష్ ఉజ్వల్ వెల్లడి ...

**ఆంధ్రప్రదేశ్, ఉదయం న్యూస్, ( పాడేరు )**




జిల్లా ఇంచార్జ్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు, హుకుంపేట ఏకలవ్య ఈఎంఆర్ ఏకలవ్య పాఠశాలల్లో బాలురు 60 బాలికలు బాలికలు 60 మొత్తం కలిపి ఆరో తరగతికి సంబంధించి 120 సీట్లు భర్తీ చేస్తున్నామని, 21.4.2025 నుంచి కొత్త అడ్మిషన్లు భర్తీ చేస్తున్నామని, హుకుంపేట ఏకలవ్య ప్రిన్సిపల్ సంతోష్ ఉజ్వల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈఎంఆర్ ఎంట్రన్స్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆరో తరగతి అర్హత పొందిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తల్లిదండ్రులు సంబంధిత పాడేరు, హుక్కుంపేట ఏకలవ్య పాఠశాలలకు వచ్చి అడ్మిషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు.

**తిరుపతి**

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీ లో వెల్డింగ్ షాపు వలన వచ్చే శబ్దాలతో ఇబ్బందిగా ఉందని,అక్కారం పల్లిలో మూసివేసిన కాలువలు వినియోగంలోకి తేవాలని, కుక్కల బెడద తగ్గేలా చూడాలని, చంద్రశేఖర్ రెడ్డి కాలనిలో యూడీఎస్ కాలువ బ్లాక్ అవుతున్నది శాశ్వత పరిష్కారం చూపాలని, శ్రీకృష్ణ నగర్ లో తుడా ఉద్యోగి రోడ్డు ఆక్రమించి గోడ కట్టారు చర్యలు తీసుకోవాలని, నీటి కనెక్షన్ లేకున్నా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, రైతు బజారు వద్ద రోడ్డుపై అమ్మకాలు చేస్తుండడంతో రైతు బజారులో వ్యాపారాలు జరగడం లేదు పరిష్కరించాలని, తిలక్ రోడ్డు, రెడ్డి అండ్ రెడ్డి కాలనీల్లో మురుగు కాలువలు పూర్తిగా పాడయ్యాయి బాగు చేయాలని, కోరమేనుగుంట లో గిఫ్ట్ డీడ్ ఇచ్చినా టిడిఆర్ బాండ్ ఇవ్వలేదని, సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద కాలువపై బండలు తొలగించడంతో చెత్త వేస్తున్నారు పరిశీలించాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు. నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷–దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధికారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన

వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు

గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ము కోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి.

ఉదయం

# బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు బద్వేల్ పట్టణం మైదుకూరు రోడ్ లోని అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన చంద్రబాబు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ ఇంచార్జి రితేష్ రెడ్డి స్వయంగా పాల్గొన్నారు విద్యార్థులతో కలిసి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.. శ్రీ అవధూత కాశినాయన మండలంలోని వరికుంట్ల కస్తూరిబా బాలికల పాఠశాల నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తో కలసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరయ్యారు. విద్యార్థులతో కలసి ఏ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.. గత వారంలో పాఠశాల భవనాల శంకుస్థాపనకు వచ్చినటువంటి ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కావున తమరు ఇన్వెటర్ ఏర్పాటు చేయాలని కోరడంతో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా ఇన్వెటర్ అందించడం జరిగింది..వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి సారథి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాలలో దాదాపు రూ. 2 కోట్ల నిధులతో భవనాలను మంజూరు చేశామన్నారు.. గత 5 సంవత్సరాల్లో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సొంత గ్రామమైనటువంటి వరికుంట్ల కు ఏమి చేశారని ప్రశ్నించారు.. మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల కన్న దీటుగా ఉండాలనే సంకల్పంతో పాఠశాలలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతున్నాడు అన్నారు.. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి నాయకులు రాజారెడ్డి,పొలిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, సీతా వెంకటసుబ్బయ్య, గురివిరెడ్డి, విజయ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రైవేటు పాఠశాలల మాయాజాలం....

## గ్రాఫిక్ డిజైన్లతో, రంగురంగుల కరపత్రలతో విద్యార్థుల తల్లిదండ్రులే టార్గెట్!

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**







పాఠశాలలో ఇంకా సెలవులు కూడా రాకముందే ప్రైవేటు పాఠశాలలు తమ వద్ద పనిచేస్తున్న టీచర్లతో ఇంటింటి ప్రచారం చేస్తూ పాఠశాలల్లో ఎ టువంటి సౌకర్యాలు లేకపోయినా, ఉన్నట్లు గ్రాఫిక్ డిజైన్లతో రకరకాల కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ పంచుతూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ పాఠశాలల్లో చేర్పించుకుంటున్నా వైనం బేతంచర్ల మండలంలో చోటు చేసుకుంటుంది. విద్యార్థులకు సరిపడా తరగతి గదిలు ఉండవు, ఆట స్థలము ఉండదు, ఫైర్ ఎక్విప్మెంట్ ఉండదు, కనీసం త్రాగడానికి మీరు కూడా ఉండదు, మరుగుదొడ్లు సైతం పాఠశాలల్లో కనపడవు ఇలా వసతులు లేకుండా ఉన్న పాఠశాలలు ఎన్నెన్నో కానీ రకరకాల కరపత్రలతో అన్ని సౌకర్యాలు ఉన్నట్లు గ్రాఫిక్ డిజైన్లను ముద్రిస్తూ తమ పాఠశాలల్లోనే చేరాలని ప్రచారం చేస్తున్నా, విద్యాశాఖ అధికారులు మాత్రం కళ్ళు మూసుకొని ఉన్నారని విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. ఒకవైపు అధిక ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాలను తమ వద్దనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హుఖం జారీ చేస్తున్నారు. వారిచ్చే పుస్తకాలు ఎక్కడ దొరకకుండా ఒక్కో పాఠశాలో ఒక్కో సిరీస్ పుస్తకాలను అమ్మతూ ఈ పుస్తకాలు మార్కెట్లో దొరకవు మా వద్దనే కొనాలి అంటూ అధికారేట్లకు విక్రయిస్తున్నారు. దీనికి తోడు బస్సు ఫీజులు అధికంగా వసూలు చేస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. మరి దీనికి తోడు ప్రత్యేక తరగతుల పేరుతో ప్రత్యేక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పిప్పి పిండి చేస్తున్న వైనం బేతంచర్ల మండలంలో చోటు చేసుకుంటుంది. మరోవైపు పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ముందస్తుగానే

తాము చెప్పిన కాలేజీలోనే అడ్మిషన్ తీసుకోవాలని కమిషన్ కక్కుర్తి తో విద్యార్థులను వారు చెప్పిన కాలేజీల్లో చేరాలని ఆర్డర్ వేస్తున్నారని విద్యార్థి నాయకులు వారిపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి కనీస సౌకర్యాలు కూడా లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేదంటే ధర్నా చేపడతామని విద్యాశాఖ అధికారులను విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరిస్తున్నారు.

# వసుధ ఫౌండేషన్ ద్వారా 10.000 ఆర్థిక సహాయం

**కౌతాళం ఉదయం న్యూస్::**



కౌతాళం మండలంలోని బదినెహాల్ గ్రామానికి చెందిన పులి మరియమ్మ మహిళ గత కొన్ని నెలల క్రిందట అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వసుధ ఫౌండేషన్ ద్వారా 10,000 వేల రూపాయలు బి. నకేష్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మహిళా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గోపాల్పేట మండల కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కేంద్రం వద్ద రైతులు సేద తీరేందుకు నీడ, నీరు ఏర్పాటు చేయాలన్నారుతేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చేయాలంటూ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఉమ్మడి, డిపిఎం భాష, గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, కోటిరెడ్డి, శివన్న, కొంకి వెంకటేష్, గోపాల్, రాజు, మహిళా సమైక్య సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే రైతు భరోసా నిధులు ఖాతాల్లో వేస్తాం: మంత్రి తుమ్మల

**నిజామాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



త్వరలోనే రైతు భరోసా నిధులు ఖాతాల్లో వేస్తాం మంత్రి తుమ్మలతెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల రైతు భరోసా నిధుల విడుదలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకం కింద ఇప్పటికే అనేక మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా త్వరలోనే నిధులు జమచేస్తామన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

**జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు కి వినతి పత్రం**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 21:**



నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నరసరావుపేట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో పేదలకి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు స్థలం, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు స్థలం కేటాయించాలని, మరో 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ ప్రతినిధి బృందం వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని చేయాలని అదే విధంగా విప్పర్లపల్లి గ్రామం నివాసం ఉంటున్న ఎస్సీ కులాస్తులు గత 40 సంవత్సరాలుగా పట్టాలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఎస్.కె చిన్న జాను సైదా, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, విజయ, మల్లేశ్వరి, జమ్మలమూడి వెంకటేశ్వర్లు, ఏసోబు, యాకోబు, కాస గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్ల కే.జీ.బీ.వీ విద్యార్థికి జిల్లా ర్యాంకు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కే.జీ.బీ.వీ పాఠశాలలో చదువుతున్న వి.రాణి మొన్న విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో కే.జీ.బీ.వీ నంద్యాల జిల్లా స్థాయిలో 468 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచిందని కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ అబిదా బేగం సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎస్. నీలావతి 925 మార్పు సాధించిందని వీరికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాగా చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, గీత, శ్రీదేవి, సువర్ణమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్న్షిప్ శిక్షణ తీసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ వితరణ కార్యక్రమం







# డ్రైనేజీ పనులు ప్రారంభం తీరిన డ్రైనేజీ సమస్య

**కౌతాళం ఉదయం న్యూస్:::**

కౌతాళంలోని ఉప్పర వీధిలో 30 సంవత్సరాల నుండి డ్రైనేజీ సమస్య కాలనీవాసులకు ఉక్కిరి బిక్కిరి, కంపు వాసనా తో భరించ లేక నానా అవస్థలు పడ్డారు..డ్రైనేజీ సమస్య ఉన్నందున ఉప్పరి కాలనీ ప్రజలు ఎన్నికల వేళ ఎమ్మెల్యే సతీమణి జయమ్మ దృష్టికి తీసుకువెళ్లారు.ఇచ్చిన మాట ప్రకారం వైస్ .ఎంపీపీ బుజ్జి స్వామి ఆదివారం డ్రైనేజీ పనులు ప్రారంభించారు.వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రహ్లాద చారి సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డికి , సతీమణి జయమ్మకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్ , ఉపసర్పంచ్ తిక్కయ్య , మాజీ సర్పంచ్ అవతారం , సమద్ పాల్గొన్నారు.

**ఉదయం న్యూస్:-డోన్**

పట్టణం, పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన వృత్తి విద్యా కోర్సులు నేర్చుకుని, ఇంటర్న్షిప్ శిక్షణ తీసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ వితరణ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి రామనరసప్ప, ఫోటాన్ ఇన్స్టిట్యూట్ అధినేత సాయినాథ్, శ్రీ సాయి గ్లోబల్ కంప్యూటర్ అకాడమీ అధినేత లక్ష్మణ్ సాయి మాట్లాడుతూ నేడు కంప్యూటర్ రానివారిని నిరక్షరాస్యులుగా పరిగణనలోకి తీసుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ శిక్షణ పొందాలన్నారు. ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ రంగాలు అభివృద్ధి చెందుతున్న తరుణంలో వృత్తి విద్యా కోర్సు చదువుకున్న 10వ తరగతి విద్యార్థులకు దసరా సెలవులలో 80 గంటల పాటు వివిధ సంస్థలలో, బైక్ మెకానిక్స్ దగ్గర, రేడియం స్టిక్కరింగ్ నందు శిక్షణ ఇప్పించడం జరిగింది. వారికందరికి సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నేడు సర్టిఫికెట్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి రామనరసప్ప గార్కి, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫోటాన్ ఇన్స్టిట్యూట్ అధినేత సాయినాథ్, శ్రీ సాయి గ్లోబల్ కంప్యూటర్ అకాడమీ అధినేత లక్ష్మణ్ సాయి, జయరాం, మురళి, శేషు, క్రిష్ణ గార్లకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి వెంకటరమణ, బాబు,వెంకట లక్ష్మీ, అల్లిపీరా,లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, రఘునాథ్, ఎస్తేరమ్మ, మధు సూధన్ రెడ్డి, సుభాన్, శ్రీనివాసులు,శివన్న, ఆదినారాయణ, సురేష్, రమేష్, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను,ముని రాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# సర్వ నరసింహస్వామి గుడి పరిసరాలు శుభ్రం చేయించిన -వి.మహేష్,EO నరసయ్య

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నాం- మహేష్,%జూ% నరసయ్యసిరివెళ్ల మండలం నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో వెలిసినటువంటి శ్రీ సర్వ లక్ష్మినరసింహ స్వామి గుడి ఆలయ పరిసరాలను శుభ్రం చేయించినట్లు మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ వి. మహేష్ ఆలయ %జూ% నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ ప్లేట్స్, గత ఆరు రోజుల నుంచి కూలీలచే ఆలయ చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రతిరోజు ట్రాక్టర్ సహాయంతో ఫారెస్ట్ నుంచి బయటకు తీసుకొచ్చి కాల్చి వేయడం జరిగిందని తెలుపుతూ ఒకవేళ ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు గుడి పరిసర ప్రాంతాల్లో ఉండడం వలన అక్కడ నిత్యం వన్యప్రాణులు తిరుగుతూ ఉంటాయి కాబట్టి ఒకవేళ ఆ ప్లాస్టిక్ వ్యర్థాలను వన్యప్రాణులు తింటే చనిపోయే ప్రమాదం ఉందని గ్రహించి మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలుపుతూ అలాగే వన్యప్రాణులకు త్రాగటానికి నీటి సౌకర్యం కూడా కల్పిస్తామని తెలుపుతూ నరసింహ స్వామి గుడికి వచ్చే భక్తులకు దయచేసి ప్లాస్టిక్ కవర్లు, కానీ ప్లాస్టిక్ పేపర్లు, కానీ ప్లాస్టిక్ ప్లేట్స్, కానీ తీసుకరాకుండా ఉండగలరని తెలుపుతూ ప్రతి ఒక భక్తుడు ఆలయ అభివృద్ధి కొరకు సహకరించగలరని మహేష్ %జూ% నరసయ్య తెలిపారు.

# ఘనంగా నారా చంద్రబాబు వేడుకలు

**కౌతాళం ఉదయం న్యూస్**



::తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు.వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉలిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు , జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు మాట్లాడుతూ ఐటీ విప్లవదాత , అభివృద్ధి , సంక్షేమం నినాదంతో ముందుకు వెళుతున్న ముక్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 రూపాయలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని చెప్పారు.సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగి సమాన అవకాశాలు పొందే విధంగా పి4 ప్రభుత్వం,ప్రవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం చేపట్టారు. అయితే పి4 ప్రేరణ ద్వారా కౌతాళం గ్రామానికి చెందిన ఉమాశంకర్ కుమారుడు వంశీ అనే విద్యార్థి బిఎస్సి అగ్రికల్చర్ సెకండ్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థికి పదివేల ఆర్థిక సహాయాన్ని వెంకటపతి రాజు , మండల కన్వీనర్ ఉలిగయ్య అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు , సతీష్ నాయుడు , మాజీ సర్పంచ్ చంద్ర , లక్ష్మీ గోవిందు , డాక్టర్ రాజనందు, రమేష్ ,సురేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఫ్రీ క్యాన్సర్ టెస్ట్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఫ్రీ క్యాన్సర్ టెస్ట్

తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతుండడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని గ్రామాల్లో 18 ఏళ్లు దాటిన వారందరికీ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షల్లో ఎవరిలోనైనా క్యాన్సర్ లక్షణాలు బయటపడితే జిల్లాస్థాయి క్యాన్సర్ చికిత్స కేంద్రానికి తరలిస్తారు.

# బేతంచర్ల కే.జీ.బీ.వీ విద్యార్థికి జిల్లా ర్యాంకు



బేతంచర్ల, ఉదయం న్యూస్: బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కే.జీ.బీ.వీ పాఠశాలలో చదువుతున్న వి.రాణి మొన్న విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో కే.జీ.బీ.వీ నంద్యాల జిల్లా స్థాయిలో 468 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచిందని కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ అబిదా బేగం సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎస్. నీలావతి 925 మార్పు సాధించిందని వీరికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాగా చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, గీత, శ్రీదేవి, సువర్ణమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన - ఎస్సై మాధవరావు

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు గురించి సైబర్ నేరగాళ్ల గురించి ఆదివారం మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో ఎస్పీ ఆదేశాల మెరకు,ఎస్ఐ మాధవరావు సైబర్ నేరాలపై అవగాహన కలిపించారు,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,రహదారులపై ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ఉపయోగించాలి,ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవు అదేవిధంగా సైబర్ నేరగాలపై కూడా అవగాహన కలిపించారు. అనంతరం గ్రామ సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు,ఆ సమస్యల యొక్క పరిష్కారం మార్గం కూడా గ్రామస్తులకు సలహాలు సూచనలు అందించారు.గ్రామాలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి కాబట్టి ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, శ్రీమతి వెంగమ్మ దంపతుల కుమారుడు నాగరాజు, కోడలు శివ జ్యోతి కుటుంబ సభ్యులు ఘనంగా సోమవారం నాగర్పమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగరపమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలుపుల కార్యక్రమం నిర్వహిస్తున్న చెనికల పెదమాల కొండయ్య కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కొలుపుల కార్యక్రమంలో చెనికల చిన్న మాల కొండయ్య కుటుంబ సభ్యులు, చెనికల మాధవరావు కుటుంబ సభ్యులు, చెనికల నాగరాజు దంపతులు,డాక్టర్



నాగార్జున, రూప శ్రీ దంపతులు, మహేష్ బాబు దంపతులు, శివరామకృష్ణ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రామ, లక్ష్మణ్, చేనికల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు,రవి, సురేషు, రమేషు, మనోజు,మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్, మానం వెంగళరావు, చెనికల కొండయ్య (కర్ణం) దంపతులు, మేకన బోయిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, డబ్బు కొట్టు కృష్ణయ్య కుటుంబ సభ్యులు, చెనికల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, రవాణా చార్యులు కుటుంబ సభ్యులు, వెంకటయ్య కుటుంబ సభ్యులు, నాగయ్య కుటుంబ సభ్యులు, నాగినేని రమేష్ బాబు, గడిపూటి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీరాములు, మిరియం సుబ్బరాయుడు, గురువయ్య, యర సింగ్ రాయుడు, దారపనేని నరసింహారావు, నూతంగి నరసింహారావు అండ్ బ్రదర్స్, అద్దంకి వారి కుటుంబ సభ్యులు, ఇంద్ల చెరువు వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. కొలుపుల కార్యక్రమంలో విచ్చేసిన నాగర్పమ్మ భక్తులకు చెనికుల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఉన్నత చదువులతో పాటు ఉపాధి అవకాశాలను సైతం యువత అందిపుచ్చుకోవాలి



ఉన్నత చదువులతో పాటు ఉపాధి అవకాశాలపై యువత దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఆదివారం వనపర్తి పట్టణం 28వ వార్డు ఆర్డిఓ కార్యాలయం సమీపంలో యువకులు నరసింహస్వామి, శివలు ఏర్పాటు చేసుకున్న గ్రామీణ ఫుడ్స్ దుకాణ ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి పై దృష్టి సారించి ఇలాంటి వ్యాపార సముదాయలను ఏర్పాటు చేసుకునే యువకుల భవిష్యత్తు బాగుంటుందని గ్రామీణ ఫుడ్స్ దుకాణం ఏర్పాటు చేసుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు యువకులు చెడు మార్గంలో వెళ్లకుండా ఉన్నత మార్గాలను అనుసరించి కుటుంబాలకు తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్క పోలీసుకు విధులలో నిజాయితీ తపనిసరి:

**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**

ప్రతి ఒక్క పోలీసుకు సమానమైన విధులను కేటాయించాలిప్రత్యేకంగా సాయుధ పోలీసు కు క్రమశిక్షణ ముఖ్యం.సిబ్బందికి ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా పరిష్కరిస్తానని హామీ

పోలీసు సాయుధ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.సాయిధ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు నిజాయితీ తప్పని సరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. స్థానిక పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ. పలు సూచనలు చేశారు ఎట్టి పరిస్థితుల్లోనూ విధులను నిర్లక్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ సక్రమంగా నిర్వహించాలి అని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యువ పోలీసులకు సాంకేతిక పరమైన విధులను కేటాయించడం జరుగుతుందని,



ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎలాంటి సమస్యలున్న, ఇబ్బందులున్న తన వద్దకు వచ్చి తెలియజేయాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులలో లాఠీని తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాలయాన్ని మరియు పోలీసులు వినియోగిస్తున్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్టోర్స్ విభాగాన్ని పరిశీలించారు. తదుపరి హోంగార్డ్ కార్యాలయమును పరిశీలించి హోంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను తెలుసుకొని వారు సర్వీస్ నందు చేసిన విషయాలను ఒక రికార్డు నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్,బి శ్రీపాల్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్లపై ఉక్కుపాదం

**మూడు నోటీసులు ఇచ్చిన స్పందించని వైనం.**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




అనుమతులు లేని లేఅవుట్ ల లో రోడ్లు సర్వే రాళ్లు కట్టడాలు నేల మట్టం చేసిన శిరివెళ్ల మేజర్ పంచాయతీ.దేశ పోరాటం శిరివెళ్ల :- శిరివెళ్ల మండల కేంద్రంలోని అక్రమ లే అవుట్ వెంచర్లపై శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు ఉక్కు పాదం మోపారు.మూడు దఫాలుగా నోటీసులు జారీ చేసి చేసినప్పటికీ మొండిగా వ్యవహరించిన యజమానులకు చట్టప్రకారం అధికారులు చుక్కలు చూపిస్తున్నారు.ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి వెంచర్ లు ఏర్పాటు చేసి అనుమతులు తీసుకోకుండా డబ్బులు దండుకునే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో గతంలో నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరించి ఎటువంటి చర్యలకు ముందడుగు వేయకుండా విధుల పట్ల కాలయాపన చేసిన అధికారుల వల్ల వెంచర్లు అధికం అయ్యాయని నేడు ఉక్కు పాదం మోపడంతో వెంచర్ నిర్వాహకుల్లో వణుకు పుడుతుందన్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు కొల్లగొట్టాలన్న ఉద్దేశంతో వెలసిసిన వెంచర్ల కారణంగా కొనుగోలుదారులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు అధికంగా ఉంటాయని శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు.. శిరివెళ్ల మేజర్ పంచాయితీ అధికారులు అక్రమ లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రతి వెంచర్ చట్ట పరిధిలో అనుమతులు కలిగి ఉండాలనేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేని అక్రమ లేఅవుట్లు క్రమ బద్ధీకరిస్తే ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బద్వేలు నియోజకవర్గంలో బయటపడ్డ వైసిపి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి సోదరుడు భూముల,కబ్జాలు

**కాశి నాయన జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి అలివి కానీ భూముల కబ్జా 500 ఎకరాలు మింగేసిన వైకాపా ఎమ్మెల్సీ సోదరుడు మాజీ సైనికులంటూ బినామీ పేర్లతో ప్రభుత్వ భూముల కబ్జా ఇప్పటికే 316 ఎకరాల్లో అక్రమాలు తేల్చిన రెవెన్యూ యంత్రాంగం కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాలతో బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్ భూ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైకాపా పాలనలో రీసెర్వేవల్ల భూముల విస్తీర్ణం తగ్గిన రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేకూరుస్తుంది రీ సర్వే అయిన 6860 గ్రామాల్లో దాదాపు 80 వేల ఎకరాల వరకు విస్తీర్ణం తగ్గిందని హద్దులు రికార్డులు మారాయని రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి 6000 మందికి సంబంధించిన భూముల విస్తీర్ణం హద్దుల వివరాలు మారినట్లు సర్వే శాఖ తెలిపింది ఇదే క్రమంలో పట్టాదారు పాస్ పుస్తకాల్లోని తప్పులను ప్రస్తుతం సరి చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏకపక్షంగా రీ సర్వే చేశారన్న ఫిర్యాదులు వేల సంఖ్యలో ఉన్నాయి భూముల విస్తీర్ణం తగ్గిందని హద్దులు మార్చారని హక్కు పత్రాల్లో తప్పులు వచ్చాయని ఇతర సమస్యలు పరిష్కారానికి 2.79 లక్షల ఫిర్యాదులు పెనుతులు గత ఏడాది అక్టోబర్ 14 నుంచి నవంబర్ 25 వరకు జరిగిన గ్రామ సదస్సులో కూటమి ప్రభుత్వానికి నివేదికలు అందాయి అందులో భాగంగా వైయస్సార్ కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం కాశి నాయన మండలం నాయన పల్లె గ్రామ పరిసరాల్లోని భూములపై ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి సోదరుడు కాశి నాయన జడ్పిటిసి సభ్యులు డి సత్యనారాయణ రెడ్డి కన్ను పడింది ఆయన తమ పెద్దనాన్న కుమారుడు పెద్ద సత్యనారాయణ రెడ్డి తో కలిసి పాల్పడిన భూ కబ్జాలపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయి కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్ రెవెన్యూ బృందాలతో కలిసి గత రెండు రోజులుగా సర్వే చేయించారు ఇప్పటివరకు నాయన పల్లె రెవెన్యూగ్రామంలో129/1 130 217 సర్వే నెంబర్లలో 316.5 ఎకరాల మేరకు ఆక్రమణలు రెవిన్యూ అధికారులు గుర్తించారు ప్రస్తుతానికి జెడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి తో పాటు బినామీలుగా ఉంటున్న నాయన పల్లికి చెందిన టీ కిట్టయ్య కాశయ్య సర్వేష్ రెడ్డి ఆధీనంలో 316.5 ఎకరాలు ఉన్నట్లు తెల్చారు ఇంకా సర్వే జరగవలసి ఉండగా మొత్తంగా అక్రమాలలో 500 ఎకరాలు పైగా ఉన్నట్లు అంచనా వేశారు ఊరు పేరు లేని మాజీ సైనికుల పేర్లు సృష్టించి వారి పేరిట రెవెన్యూ అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి పట్టాలు పొందారు ఆ తరువాత తన చుట్టూ మరింత ఆక్రమించుకున్నారని సమాచారం

**జలకల కింద బోర్ల తొవ్వకం**

వైకాపా ప్రభుత్వం అప్పుడు ప్రవేశపెట్టిన జలకల పథకం కింద ఆక్రమిత ప్రభుత్వ భూములు బోర్లు తవ్వినట్లు రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది ప్రభుత్వ భూములు బోర్లు ఎలా మంజూరు చేశారు? దీని వెనుక ఉన్న సూత్రధారులు పాత్రధారులు ఎవరు అనే విషయంపై విచారణ జరుగుతుంది నకిలీ పత్రాల ఆధారంగా

ప్రభుత్వ భూములు తమవేనంటూ కబ్జాదారులు చలామణి చేస్తున్నట్లు తేలింది వీటికి ఏపీ డి సి ఎల్ కరెంటు సర్వీసులు సైతం ఇవ్వగా అరటి పంటల సాగు చేపట్టారు కొండ పోరం బోకు వంక పోరంబోకు పేరిట ఉన్న ప్రభుత్వ భూములను చదును చేసి ఆక్రమించుకున్నారు వైకాపా ప్రభుత్వ హయాంలో వీరి భూముల దందాలను తెలిసి కూడా రెవెన్యూ అధికారులు ప్రశ్నించలేకపోయారు ఇప్పుడు ఉన్నతాధికారుల ప్రమేయంతో సిబ్బంది రంగంలోకి దిగి భూముల ఆక్రమణలు గుర్తించారు ప్రభుత్వ భూములు చేయడమే కాదు వాటికి వివిధ పథకాల కింద బిందు తుంపర సేద్యం పరికరాలు రాయితీపై పొందడం జలకల పథకం కింద బోర్లు తవ్వించడం విశేషం

# భిన్నత్వంలో ఏకత్వం



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్క్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు తీయబోయే ర్యాలీకి సంబంధించి ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ను కలిసి అఖిలపక్ష నేతలు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయం నందు ప్రజాసంఘాలు కుల సంఘాలు మానవ హక్కుల సంఘాలు రాజకీయ పార్టీ నేతలు కలిసి ఐక్య కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం ఆస్తులపై కొత్త చట్టాన్ని తీసుకురాటాన్ని ఖండించారు. భిన్నత్వంలో ఏకత్వంలో ఏకత్వంలో భిన్నత్వంలో ఉంటున్న హిందూ ముస్లిం సోదరుల మధ్య చిచ్చుపెట్టేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇలాంటి నల్ల చట్టాలను తీసుకొని వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బుధవారం నాడు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కుల సంఘాలు ప్రజా సంఘాలు విప్లవ సంఘాలు, తబ్లిక్ జమాత్, ఉలమాల సంఘం, దర్గా మరియు కాన్ కా కమిటీ, రాజకీయ పార్టీ నేతలతో కలిసి గొప్ప భారీ ర్యాలీని చేపట్టడం జరుగుతుందని సమావేశంలోనాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆమదాల రమణ, సిఐటియు శ్రీనివాసులు, మానవ హక్కుల సంఘం నాయకులు కాజీ గౌస్, జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాష, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బరగొడ్ల హుస్సేన్ భాష, పల్నాటి తాజ్, బాయ్ జాన్, ఆయా సంఘాల కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో బీరువాళ్ళ భాషా అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన నవీన్ కానిస్టేబుల్ కుటుంబానికి

**16 లక్షల రూపాయల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోలీస్ కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అండగా భద్రత స్కీమ్విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుంది.

2024 నవంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నవీన్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 16 లక్షలు చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ తదనంతరం వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.




విధినిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. నవీన్ కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, ఏ, సూపరిండెంట్ మహమ్మద్ ఫయాజుద్దీన్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, సీసీ నితిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఏసీలూ పది నిమిషాల్లోనే..

### డెలివరీలు ప్రారంభించిన బ్లింకిట్

క్విక్ కామర్స్ కంపెనీలు తమ వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నాయి. తొలుత గ్రాసరీకి మాత్రమే పరిమితమైన ఈ కంపెనీలు.. తర్వాత మొబైల్ ఫోన్లు, చిన్న చిన్న ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లనూ 10 నిమిషాల్లోనే డెలివరీ చేయడం ప్రారంభించాయి. ఇప్పుడు, జొమాటోకు చెందిన క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ మరో ముందడుగు వేసింది. ఇకపై ఏసీలనూ పది నిమిషాల్లోనే డెలివరీ చేస్తామని ప్రకటించింది. వేసవిలో ఏసీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్ట్యా బ్లింకిట్ ఏసీలను త్వరితగతిన డెలివరీని ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ ఏసీ తయారీ సంస్థ లాయిడ్‌తో బ్లింకిట్ జట్టుకట్టింది. ఆ కంపెనీకి చెందిన వివిధ రకాల ఏసీలను 10 నిమిషాల్లోనే అందించనున్నట్లు ఆ కంపెనీ సీఈఓ అల్బీందర్ దిండ్సా వెల్లడించారు. ప్రస్తుతానికి దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఏసీల డెలివరీలు ప్రారంభమయ్యాయని, త్వరలో మరిన్ని నగరాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు. ఏసీ డెలివరీ అయిన 24 గంటల్లో ఇన్‌స్టలేషన్ సిబ్బంది ఏసీని కోరుకున్న చోట ఫిక్స్ చేస్తారని పేర్కొన్నారు.

## నెమ్మదించిన కీలక రంగాల వృద్ధి

### ఫిబ్రవరిలో 5 నెలల కనిష్ఠానికి

దిల్లీ: ఈ ఏడాది ఫిబ్రవరిలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధి నెమ్మదించి, 2.9 శాతానికి పరిమితమైంది. గతేడాది ఇదే నెలలో ఈ రంగాల ఉత్పత్తిలో వృద్ధి 7.1% కావడం గమనార్హం. 2024 సెప్టెంబరులో నమోదైన 2.4% తర్వాత గత నెల గణాంకాలే కనిష్ఠం. అంటే కీలక రంగాల ఉత్పత్తి వృద్ధి 5 నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. బొగ్గు, ముడి చమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్.. ఈ 8 రంగాలను కీలక మౌలిక రంగాలుగా వ్యవహరిస్తారు. ఈ ఏడాది జనవరిలో ఈ రంగాల ఉత్పత్తిలో 5.1% వృద్ధి ఉంది. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం..

బొగ్గు ఉత్పత్తి వృద్ధి 11.6% నుంచి 1.7 శాతానికి నెమ్మదించింది. రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి వృద్ధి 2.6% నుంచి 0.8 శాతానికి, ఉక్కు ఉత్పత్తి వృద్ధి 9.4% నుంచి 5.6 శాతానికి, విద్యుత్ రంగ ఉత్పత్తి వృద్ధి 7.6% నుంచి 2.8 శాతానికి తగ్గింది. ఎరువుల ఉత్పత్తిలో 10.2% పెరుగుదల ఉండగా.. సిమెంట్ ఉత్పత్తి వృద్ధి 10.5 శాతానికి పెరిగింది.

# వెండీ బంగారమాయె...

## పసిడితో పోటీ పడుతున్న వెండి!




బంగారం ధర పెరుగుతోంది. అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్ కారణంగా దేశీయంగా రికార్డు గరిష్ఠాలను నమోదు చేస్తోంది. తాజాగా 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.92 వేల మార్కు దాటడంతో పసిడి కొనుగోళ్లకు వెనకడుగు వేస్తున్నారు వినియోగదారులు. పసిడి పరుగులో చాలా మంది గుర్తించని ఇంకో విషయమేమిటంటే వెండి ధరలూ అదే స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. గడిచిన ఏడాదిలో బంగారం, వెండి 37 శాతం మేర పెరగ్గా.. గడిచిన నెలలో బంగారం 6.70 శాతం మేర పెరగ్గా.. వెండి 8.80 శాతం మేర పెరగడం గమనార్హం.

అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం బంగారం ఔన్సు ధర 3,100 డాలర్ల పైబడి ట్రేడవుతోంది. వెండి సైతం ఔన్సు 34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా వెండి కిలో రూ.1.03 లక్షల వరకు పలుకుతోంది. గతేడాది మే నెలలో ఔన్సు వెండి 32 డాలర్లు పలకగా.. అక్టోబర్‌లో 34 డాలర్లకు పెరిగింది. దీంతో గతేడాది దీపావళి సమయంలోనే వెండి రూ.లక్ష మార్కు దాటింది. అప్పట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారు. ఆ తర్వాత డిసెంబర్ నాటికి ఔన్సు 28 డాలర్ల స్థాయికి దిగొచ్చింది. అక్కడి నుంచి మళ్లీ దాదాపు 20 శాతం మేర పెరిగి 34.45 డాలర్ల స్థాయికి చేరింది. 2020లో 16 డాలర్ల వద్ద ఉన్న వెండి.. గడిచిన ఐదేళ్లలో 19.4 శాతం సీఏజీఆర్‌తో దూసుకెళుతోంది.

**ఎందుకు పెరుగుతోంది?**

ద్రవ్యోల్బణాన్ని అధిగమించే పెట్టుబడి సాధనాలుగా బంగారం, వెండికి ఎప్పటినుంచో పేరుంది. ప్రస్తుతం ట్రంప్ మూలంగా నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు వీటికి డిమాండ్ పెంచుతున్నాయి.

బంగారం మాదిరిగా కాకుండా వెండిని పారిశ్రామిక అవసరాలకూ వినియోగిస్తుండడం మరో కారణం. ముఖ్యంగా ఈవీ, సోలార్ పరిశ్రమల నుంచి వెండికి పెరిగిన డిమాండ్ కారణంగా ఈ లోహం ధర పరుగులు పెడుతోంది.

వెండి డిమాండ్‌కు తగిన సప్లయ్ లేకపోవడమూ మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. 2025లో 1.20 బిలియన్ ఔన్సుల వెండి అవసరం అవుతుందన్న అంచనా కాగా.. సప్లయ్ మాత్రం 1.05 బిలియన్ ఔన్సులే ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి.

బంగారం, వెండికి ఉన్న అవినాభావ సంబంధం ఏళ్లుగా కొనసాగుతోంది. 1980ల నుంచి అంతర్జాతీయంగా ఔన్సు ధరలో వీటి ధరల మధ్య నిష్పత్తి 70:1గా ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే 90:1గా ఉంది. ఈ లెక్కన వెండి ధరలు మరింత పెరిగేందుకు అవకాశం ఉందంటున్నారు నిపుణులు. బంగారం ధర తగ్గినా ఈ నిష్పత్తిని చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

మెక్సికో, ఆస్ట్రేలియా, రష్యా, పెరూ వంటి దేశాల్లో వెండి మైనింగ్ జరుగుతోంది. మైనింగ్ కార్యకలాపాలు జోరందుకుంటే వెండి ధరలు దిగొస్తాయని చెబుతున్నారు. వాణిజ్య యుద్ధ భయాలు తగ్గి మళ్లీ స్టాక్ మార్కెట్ల వైపు పెట్టుబడులు మళ్లినా బంగారంతో పాటు వెండి ధరలూ దిగొస్తాయి.

**చరిత్రలో వెండి**వెండి ధర ఇప్పటి కంటే దాదాపు నాలుగు దశాబ్దాల క్రితమే ఇంకా ఎక్కువగా ఉండేది. 1980 జనవరిలో అత్యధికంగా ఔన్సు 49.95 డాలర్లు పలికింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టింది. మళ్లీ 2011 ఏప్రిల్ నెలలో 47.94 డాలర్లకు చేరింది. అప్పటి ధరలతో పోలిస్తే నేటి ధరలు తక్కువనే చెప్పాలి.

## 'ఎక్స్'ను విక్రయించిన ఎలాన్ మస్క్

వాషింగ్టన్: బిలియనీర్ ఎలాన్‌మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను విక్రయించినట్లు ప్రకటించారు. అయితే, అది బయటి వ్యక్తులకు కాదట. మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ'కే విక్రయించారు. ఈమేరకు మస్క్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మివేసినట్లు మస్క్ ప్రకటించారు. తాజాగా ఎక్స్‌ఏఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్‌ఏఐ అధునాత ఏఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్.. టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవోగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్'ను మస్క్ 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సొంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేషపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

చాట్‌జీపీటీకి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్‌ఏఐ' పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. "ఎక్స్‌ఏఐ, ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.




డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం. ఎక్స్‌ఏఐ అధునాతన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది" అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు సంస్థల కలయిక కోట్లాది మంది ప్రజలకు అత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ అన్నారు.

## కరీంనగర్‌లో కొత్త శాఖ ప్రారంభం

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead of life

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా వివిధ రాష్ట్రాలలో ఆరు కొత్త శాఖలను ప్రారంభించింది. కొత్తగా ప్రారంభించిన బ్యాంకు శాఖల్లో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఒక శాఖ ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్‌లో కూడా ఒక శాఖ ఉంది. మిగతా నాలుగు కొత్త శాఖలను తమిళనాడు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. దేశమంతటా సమీప భవిష్యత్తులో మరిన్ని శాఖలను తెరవాలనే ప్రణాళికను కలిగి ఉన్నామని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సలీ ఎస్ నాయర్ ఈ రోజు(శనివారం) ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త శాఖలతో సహా తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్..17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 578 శాఖలు, 12 ప్రాంతీయ కార్యాలయాలను కలిగి ఉందని బ్యాంకు తెలిపింది.




## ఇకపై వాట్సప్ స్టేటస్‌లో సాంగ్ యాడ్ చేయొచ్చు..

తక్షణ సందేశం పంపాలన్నా, ఫొటోలు పంచుకోవాలన్నా వెంటనే గుర్తుకువచ్చే మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు, అప్‌డేట్లను అందిస్తూ యూజర్లను ఆశ్చర్యానికి గురిచేస్తుందీ యాప్. తాజాగా మరో కొత్త సదుపాయంతో ముందుకొచ్చింది. స్టేటస్‌లో పాటల్ని జోడించే ఫీచర్‌ని తీసుకొచ్చింది. దీన్ని ఎలా వినియోగించాలంటే?

సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ అప్‌లోడ్ చేసేటప్పుడు పోస్ట్‌కు తగ్గట్టుగా మనకు నచ్చిన పాటను ఎంచుకొనే సదుపాయం ఉంది. ఇలా తాత్కాలిక మ్యూజిక్ క్లిప్‌లను జోడించే సదుపాయాన్ని వాట్సప్ కూడా ప్రవేశపెట్టింది. అచ్చం ఇన్‌స్టాగ్రామ్‌లానే ఇకపై స్టేటస్‌లో 24 గంటల పాటు వారి ఫొటోలు, టెక్ట్స్, వీడియోలకు పాటలు జోడించొచ్చు. మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఈ ఫీచర్‌ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఇప్పటికే చాలామంది యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

**మ్యూజిక్ యాడ్ ఎలా?**సాధారణంగా వాట్సప్‌లో స్టేటస్ సెలెక్ట్ చేసుకొనే లాగా %ూ౯౯ ర్ఫ్బం% ఆప్షన్‌పై క్లిక్ చేసి గ్యాలరీలో మీకు నచ్చిన ఫొటో వీడియో ఏదో ఒకటి సెలెక్ట్ చేసుకోవాలి. ఎంచుకోగానే క్రాప్, స్టిక్కర్, టెక్ట్స్, ఎడిట్ ఆప్షన్లు సాధారణంగా స్క్రీన్‌పై కనిపిస్తాయి. వాటిముందే మ్యూజిక్ ఐకాన్ కొత్తగా దర్శనమిస్తుంది. దాన్ని క్లిక్ చేసి మీకు నచ్చిన పాటను ఎంచుకోవచ్చు. అయితే ఇలా ఫొటో కోసం 15 సెకన్లు, వీడియో కోసం 60 సెకన్ల వరకు పాటను ఎంచుకోవచ్చు. పాట ఎక్కడినుంచి ప్లే కావాలని కోరుకుంటున్నారో అలా అడ్జెస్ట్ చేసుకొనే సదుపాయం కూడా ఉంది.

## తండ్రి కలను నిజం చేసిన కుమార్తె, ఐదేళ్లకు పునఃకలయిక

అప్పుడప్పుడు కొన్ని విషయాలు మన హృదయాలను కదిలిస్తాయి. భావోద్వేగంతో కన్నీళ్లు వచ్చేలా చేస్తాయి. అచ్చం అలాంటి ఒక హృదయాన్ని హత్తుకునే కథని RPG ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా సోషల్ మీడియా X వేదికగా పంచుకున్నారు. తరచుగా ఆసక్తికరమైన విషయాలను పంచుకునే ఆయన..ఈ కథతో అనేక మందిని కదిలించారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం. ఈసారి ఆయన పంచుకున్న కథ భారత వైమానిక దళ మాజీ వింగ్ కమాండర్ అశోక్ కేట్కర్‌ది. ఐదు సంవత్సరాల తర్వాత తన కుమార్తెతో కలిసిన అశోక్ కేట్కర్ జీవితంలో జరిగిన అద్భుతమైన సంఘటన ఇది.

**తండ్రిని కాదని**

ముంబై విమానాశ్రయంలో వీల్‌చైర్‌లో ఉన్న వింగ్ కమాండర్ అశోక్ కేట్కర్ ఢిల్లీకి విమానం ఎక్కాడు. అతను సర్వీసులో ఉన్నప్పుడు అతని రెండు కాళ్లను కోల్పోయాడు. కానీ బాధకరమైన విషయం ఏమిటంటే, అతని కుమార్తె భార్గవితో విడిపోవడం. భార్గవి తన తండ్రిని కాదని పెళ్లి చేసుకుంది. ఆ తరువాత ఐదేళ్ల పాటు ఒకరికొకరు కలుసుకోలే, మాట్లాడుకోలేదు. కానీ అశోక్ కేట్కర్ విమానం ఎక్కిన కొద్ది సేపటికి ఒక ప్రత్యేక సంఘటన జరిగింది.



**ఇద్దరు ఒకరినొకరు**

ఆ క్రమంలో అశోక్‌ని యుద్ధ వీరుడు అని పిలిచి, "సార్, మీ నుంచి దూరంగా ఉంటున్న మీ కుమార్తె భార్గవి ఈ విమానాన్ని నడుపుతోందని ఓ చిన్నారి అన్నాడు. ఇది విన్న అశోక్ ఆశ్చర్యపోయాడు. కొద్ది సేపటి తర్వాత ఆయనకు వెంటనే కన్నీళ్లు వచ్చాయి. ఆ క్షణంలో ఆయన కుమార్తె భార్గవి కాక్‌పిట్ నుంచి బయటకు వచ్చి తన తండ్రికి నమస్కరించి, "నాన్న, మీ కలను నేను నిజం చేశాను" అని చెప్పింది. నేను ఇప్పుడు పైలట్‌నని, ఆ క్రమంలో తండ్రి పాదాలపై పడి, దయచేసి నన్ను క్షమించమని కోరింది. ఈ మాటలు చెప్పిన తరువాత, ఇద్దరు ఒకరినొకరు కౌగిలించుకున్నారు. వారి కళ్లలోను, మనసుల్లోనూ కన్నీళ్ళు నిండిపోయాయి. ఇది చూసిన విమానంలోని ప్రయాణికులు కూడా భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రీకూతుళ్ల పునఃకలయికను చూసి వారందరూ సంతోషపడ్డారు. అయితే యుద్ధవీరుడని పిలిచింది మరెవరో కాదు, అతని మనవడే కావడం విశేషం.

**గంటల్లోనే వైరల్**

విమానం దిగగానే అశోక్ కోల్పోయిన ఆనందాన్ని తిరిగి పొందాడు. తన నుంచి విడిపోయిన కుమార్తె తిరిగి వారితో చేరింది. ఇది నిజంగా హృదయ విదారక సంఘటన అని చెబుతూ గోయెంకా సోషల్ మీడియా ఎక్స్ ద్వారా పోస్ట్ చేశారు. హర్ష్ గోయెంకా చేసిన ట్వీట్ కొన్ని గంటల్లోనే వైరల్ అయింది.

ఇది చదివిన

ఓ నెటిజన్ సూపర్ అని పేర్కొన్నాడు. మరొకరు ఈ కథ చాలా అందంగా ఉందన్నారు. ఒక వ్యక్తి "ఇది నిజమేనా?" అని సందేహం వ్యక్తం చేశాడు. మరొకరు ఇది చాలా మంచి కథ అని, డైరెక్టర్ మణిరత్నంకు తెలిస్తే సినిమా తీస్తాడని పేర్కొన్నారు.





# చైతూ పక్కన మీనాక్షి..

మైథలాజికల్ థ్రిల్లర్‌గా నిర్మిస్తోన్న ఈ మూవీలో చైతూ స్టైల్, లుక్, క్యారెక్టర్ అన్నీ ఔట్ ఆఫ్ ది బాక్స్ గా ఉండనున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలల క్రితమే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. . నాగచైతన్య 24వ సినిమాగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఓ డిఫరెంట్ టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇంతకీ పేరేంటో తెలుసా.. 'వృషకర్మ'. ఇతర చిత్రాలతో పోలిస్తే ఇందులో చైతూ పాత్రకు చాలా డెప్త్ ఉంటుందట.

'విరూపాక్ష' సినిమాతో సూపర్ హిట్ కొట్టిన కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా ఓ థ్రిల్లర్ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. కొన్ని నెలల క్రితమే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. వెండితెరపై ప్రేక్షకులకు సరికొత్త ప్రపంచాన్ని చూపించేందుకు రెడీ అవ్వండి అంటూ సినిమా ఎలా ఉంటుందో ముందుగానే హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈమధ్య కాలంలో రెగ్యులర్ కమర్షియల్ కథలను పక్కన పెట్టి డిఫరెంట్ కంటెంట్ ను సెలెక్ట్ చేసుకుంటున్న నాగచైతన్య 'తండేల్'తో తన కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ కొట్టడంతో పాటు రూ.100 కోట్ల క్లబ్‌లోనూ చేరాడు. ఇక'విరూపాక్ష'తో తనేంటో నిరూపించుకున్న కార్తీక్ దండుతో సినిమా చేస్తున్నాడనగానే అందరి ఫోకస్ ఒక్కసారిగా ఈ ప్రాజెక్ట్‌పై పడింది. నాగచైతన్య 24వ సినిమాగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఓ డిఫరెంట్ టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇంతకీ పేరేంటో తెలుసా.. 'వృషకర్మ'

మైథలాజికల్ థ్రిల్లర్‌గా నిర్మిస్తోన్న ఈ మూవీలో చైతూ స్టైల్, లుక్, క్యారెక్టర్ అన్నీ ఔట్ ఆఫ్ ది బాక్స్ గా ఉండనున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. విరూపాక్ష లాంటి మిస్టరీ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన కార్తీక్ దండు డైరెక్టర్ కావడం, సీనియర్ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరిస్తుండటంతో ఈ ప్రాజెక్టులపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మూవీకి సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంటేషన్ ఇవ్వడం, ప్రీ-ప్రొడక్షన్ దశలో నుంచే హై వాల్యూస్ చూపించడం చూస్తే, కంటెంట్ పరంగా చాలా కొత్తగా ఉండనున్నట్లు అర్థమవుతుంది.

'తండేల్' సినిమాలో మత్స్యకారుడిగా కండలు తిరిగిన రఫ్ లుక్‌లో కనిపించిన చైతూ ఈ సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అవుతున్నాడు. ఇతర చిత్రాలతో పోలిస్తే ఇందులో చైతూ పాత్రకు చాలా డెప్త్ ఉంటుందట. కథలో కొన్ని రహస్యాలు, అనూహ్య మలుపులతో ఈ సినిమా పీక్ థ్రిల్లర్‌గా తయారవుతోందట. కార్తీక్ దండు టేకింగ్ ఎలా ఉంటుందో ప్రేక్షకులు 'విరూపాక్ష'లో చూశారు. ఆ సినిమాలో చివర్లో వచ్చే ట్విస్ట్ అయితే మైండ్ బ్లోయింది. చైతూ మూవీలో అంతకుమించి ట్విస్టులు ఉంటాయట. ఈ మూవీ షూటింగ్ ఎక్కువ భాగం అడవుల్లోనే జరగనున్నట్లు తెలుస్తోంది.

ఈ సినిమాలో నాగచైతన్యకి జోడిగా మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు సమాచారం. ముందుగా పూజా హెగ్డేని తీసుకోవాలనుకున్నప్పటికీ.. ఆమె కెరీర్ ప్రస్తుతం డౌన్‌లో ఉండటం, ఆల్రెడీ చైతూతో ఓ సినిమాలో నటించడంతో ఫ్రెష్ లుక్ కోసం చూశారట. చివరికి ట్రెండీ హీరోయిన్‌గా ఉన్న మీనాక్షి చౌదరిని కన్ఫామ్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం. వంటి బ్లాక్‌బస్టర్లతో మీనాక్షి రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఆ క్రేజ్‌తోనే చైతు పక్కన ఛాన్స్ కొట్టేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

## ఓ హీరోని ఊహించుకుని కథ

# వేరే హీరోతో సినిమా



ఓ హీరోని ఊహించుకుని కథ రాసుకోవడం... కొన్ని అనివార్య కారణాలతో వేరే హీరోతో సినిమా తీయడం ఇండస్ట్రీలో తరుచూ జరిగే తంతే. అయితే అలా వచ్చిన సినిమాలు కొన్ని ఘనవిజయం సాధిస్తే.. మరికొన్ని ఫ్లాఫ్ అవుతుంటాయి. సినీ ఇండస్ట్రీలో శేఖర్ కమ్ముల గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రాజా, శేఖర్ కమ్ముల కాంబినేషన్లో వచ్చిన 'ఆనంద్' మూవీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. మంచి కాఫీలాంటి సినిమా అంటూ విమర్శకుల చేతకూడా ప్రశంసలు అందుకుంది. అయితే శేఖర్ కమ్ములు ముందుగా ఈ కథను మరో హీరోని ఊహించుకుని రాసుకున్నారట. ఆయనెవరో కాదు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్. అవును ఈ విషయాన్ని గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

1972, ఫిబ్రవరి 4న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జన్మించిన శేఖర్ కమ్ముల.. పాఠశాల విద్య, ఇంటర్, బీటెక్ అన్నీ హైదరాబాద్‌లోనే పూర్తిచేసి ఉన్నత చదువుల కోసమని అమెరికా వెళ్లారు. అక్కడ కంప్యూటర్ సైన్స్‌లో పీజీ చేసి అనంతరం వాషింగ్టన్‌లోని హొవార్డ్ యూనివర్శిటీలో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో చేరాడు. చదువు పూర్తయ్యాక అక్కడే కొంతకాలం ఉద్యోగం చేసిన ఆయన సినిమాలపై ఆసక్తిగా ఉద్యోగానికి రాజీనామా చేసి ఫిల్మ్ మేకింగ్ కోర్సులో చేరారు. ట్రైనింగ్‌లో ఉండగానే తాను రాసుకున్న స్క్రిప్టుతో 'డాలర్ డ్రీమ్స్' అనే పేరుతో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఓ చిత్రాన్ని తీశారు. అది కమర్షియల్‌గా సక్సెస్ కాకపోయినా 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా ఆయనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది.

అయితే ఎలాగైనా కమర్షియల్ హిట్ కొట్టాలన్న కసితో ఆయన 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. ఆ కథను పవన్ కళ్యాణ్‌ని దృష్టిలో పెట్టుకుని రాసుకున్నానని.. కానీ ఆయన్ని ఎప్పుడూ కలవలేదని శేఖర్ కమ్ముల గతంలో చెప్పారు. అయితే పవన్‌ని ఎందుకు మీట్ కాలేదన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. చివరికి ఆ కథ అప్పటికి మూడు సినిమాల అనుభవం మాత్రమే ఉన్న రాజా చేతికి వెళ్లింది. ఇక హీరోయిన్‌గా అసిన్, సదాలను అనుకున్నా చివరికి కొత్త హీరోయిన్ కమలినీ ముఖర్జీకి ఛాన్స్ దక్కింది. ఇక 'ఆనంద్' మూవీ చేసిన మ్యాజిక్.. క్రియేట్ చేసిన రికార్డుల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అటు రాజాకి, ఇటు కమలినీకి మంచి పేరు తీసుకొచ్చింది.

'అనంద్' మూవీ రిలీజ్ విషయంలో కొంత రభస జరిగింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' విడుదల తేదీనే 'ఆనంద్' టీమ్ కూడా ప్రకటించడం అప్పట్లో ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. చిరంజీవితో పెట్టుకుని శేఖర్ కమ్ముల రిస్క్ చేస్తున్నాడని చాలామంది మాట్లాడుకున్నారు. చివరికి రెండు సినిమాలు 2004, అక్టోబర్ 15న రిలీజై మంచి విజయాలను దక్కించుకున్నాయి. అయితే పవన్‌తో 'ఆనంద్' మూవీ మిస్ అయిన శేఖర్ కమ్ముల ఆయనతో 'లీడర్ 2' తీసేందుకు ట్రై చేస్తున్నాడని కొంతకాలం ప్రచారం జరిగినా ఆ దిశగా ప్రయత్నాలు ముందుకెళ్లలేదు.



# దేవా కట్టా భారీ ప్లానింగ్

1

విప్లవాత్మక దర్శకుడు దేవా కట్టా భావాజాలం ఎంత గొప్పగా ఉంటుందో అందరికీ తెలిసిందే. దేవా కట్టా అభిరుచి, మార్క్, మేకింగ్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్ మీద చెరగని ముద్ర వేశాయి. ప్రస్థానం మూవీ అందరికీ ఆల్ టైం ఫేవరేట్‌గా ఉంటుంది. చివరగా తేజ్ హీరోగా రిపబ్లిక్ అనే మూవీని దేవా కట్టా తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలను అందుకున్నాడు. ఇక ఇప్పుడు మయసభ అంటూ రాబోతోన్నాడు. దేవా కట్టా తీసిన ప్రస్థానం, రిపబ్లిక్ చిత్రాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ప్రస్థానం సినిమాతో శర్వానంద్, సాయి కుమార్ పాత్రలకు మంచి పేరు వచ్చింది. రిపబ్లిక్ చిత్రం కమర్షియల్‌గా ఆడకపోయినా.. ఓ కనువిప్పు కలిగించే చిత్రంగా నిలిచింది. అలా సమాజాన్ని ప్రశ్నించే చిత్రాలు తీయడంలో దేవా కట్టా శైలి ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన ఇప్పుడు మయసభ అంటూ వెబ్ సిరీస్‌ను తీసే పనిలో పడ్డాడు. ఇంత వరకు తన ప్రాజెక్టుల్ని ప్రకటించకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆయన్ను అడిగినట్టుగా ఉన్నారు. ఇక దేవా కట్టా తన ప్రాజెక్టుల గురించి ఓ ట్వీట్ వేశాడు. ప్రస్తుతం మయసభ మొదటి సీజన్ పనుల్లో ఉన్నానని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే 400 నిమిషాల ఫుటేజ్ సిద్ధమైందని అంటున్నాడు. అంటే దగ్గరదగ్గరగా మొదటి సీజన్ ఏడు గంటల నిడివి ఉంటుందని అర్థం అవుతోంది. వెబ్ సిరీస్ కాబట్టి దీనికి ఓ లిమిట్ గానీ, నిడివి ఇంత ఉండాలనే సమస్య గానీ ఉండదు. ఎంగేజింగ్‌గా ఉంటే పది గంటలు లేవకుండా అయినా కూర్చుని చూస్తారు ఆడియెన్స్. ఈ వెబ్ సిరీస్ మాత్రమే కాకుండా ఇంకో సినిమాకు స్క్రిప్ట్ కూడా రెడీ చేస్తున్నాడట. తనకు ఇష్టమైన యాక్టర్, స్టార్‌తో ఆ సినిమా ఉంటుందని హింట్ ఇచ్చాడు. కానీ ఆ స్టార్ హీరో, యాక్టర్ ఎవరు అన్నది మాత్రం రివీల్ చేయలేదు. చూస్తుంటే మళ్లీ సాయి ధరమ్ తేజ్‌తోనే సినిమా చేస్తాడా? లేదంటే శర్వానంద్ సినిమా తీస్తాడా? అన్నది చూడాలి. దేవా కట్టా బ్రాండ్ ఇమేజ్ అయితే ఇప్పటికీ జనాల్లో ఏ మాత్రం తగ్గలేదన్న సంగతి తెలిసిందే. ఇక ఈ మయసభ సీజన్ వన్ ఎప్పుడు వస్తుందో చూడాలి. ఈ వెబ్ సిరీస్‌లో సాయి కుమార్ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. సాయి కుమార్ తన సినీ జర్నీ గురించి మాట్లాడుకుంటూ ప్రతీ సారి ఈ మయసభ గురించి చెబుతూనే ఉన్నాడు. ఈ వెబ్ సిరీస్‌లో తన పాత్ర అద్భుతంగా ఉంటుందని చెప్పుకొస్తున్నాడు. అసలే ఈ మధ్య సాయి కుమార్ నటిస్తే చాలు సినిమా బ్లాక్ బస్టర్ అన్నట్టుగా మారిపోయింది. లక్కీ భాస్కర్, సరిపోదా శనివారం, కమిటీ కుర్రోళ్లు ఇలా చాలా చిత్రాలు కమర్షియల్‌గా హిట్ల మీద హిట్లు అవుతున్నాయి. ప్రస్థానం రేంజ్‌లో ఈ మయసభ వెబ్ సిరీస్ సాయి కుమార్‌కు పేరు తెచ్చి పెడుతుందా? లేదా? అన్నది త్వరలోనే తెలుస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ వెబ్ సిరీస్ ఆడియెన్స్ ముందుకు రానుందని సమాచారం.

# ఫేవరేట్ కారుని కొన్న ఏఆర్ రెహమాన్..




స్వర మాంత్రికుడు ఏఆర్ రెహమాన్ ప్రస్తుతం కొత్త కారుని కొన్నాడు. మహేంద్ర కంపెనీకి చెందిన కొత్త ఎలక్రికల్ వెహికల్ తనకు ఎంతో ఇష్టమని చెప్పుకొచ్చాడు. అందుకే ఈ కొత్త మోడల్ కారుని కొన్నానని అంటున్నాడు. ఈ కొత్త మోడల్ %ఘిష్ట్రఅఅనతీు ఇవజ 9వ% కారు అంటే రెహమాన్‌కి ఎంత ఇష్టమో ఫోటోలను చూస్తేనే అర్థం అవుతోంది. ఇక ఈ కొత్త కారుకి ఏఆర్ఆర్ అనే నంబర్ ప్లేటుని అమర్చుకున్నాడు. కానీ ఇది నిబంధనలకు విరుద్ధం అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త మోడల్ ధర మాత్రం గరిష్టం ముప్పై నుంచి నలభై లక్షల వరకు చూపిస్తోంది. రెహమాన్ తల్చుకుంటే కోట్లు పెట్టి కార్లు కొనగలడు. కానీ తనకు నచ్చిన ఈ ఫేవరేట్ కారుని మాత్రమే రెహమాన్ సొంతం చేసుకున్నాడు. ఇక రెహమాన్ ప్రస్తుతం థగ్ లైఫ్ ఫస్ట్ సింగిల్ లాంచ్ ఈవెంట్లో బిజీగా ఉన్నాడు. మణిరత్నం, కమల్ హాసన్ క్రేజీ కాంబోలో చాలా ఏళ్ల తరువాత థగ్ లైఫ్ అనే ఓ చిత్రం రాబోతోంది. థగ్ లైఫ్ ఫస్ట్ సింగిల్ లాంచ్ ఈవెంట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో రెహమాన్, మణిరత్నం, కమల్ హాసన్ ఇలా టీం అంతా సందడి చేసింది. ఇక ఇదే క్రమంలో రెహమాన్ తన కొత్తు కారు గురించి సోషల్ మీడియాలో పోస్ట్ వేశాడు. ప్రస్తుతం రెహమాన్ కొత్త కారు, దాని నంబర్ ప్లేటు మాత్రం ఎక్కువగా వైరల్ అవుతోంది. నంబర్ ప్లేట్ మీద నంబర్ కాకుండా ఇలా ఏఆర్ఆర్ అని ఉంది. ఇదే ప్లేట్‌తో బయటకు వస్తే రెహమాన్‌కు ఫైన్ పడుతుందేమో మరి.

ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమా కోసం రెహమాన్ పని చేస్తున్నాడు. పెద్ది ఫస్ట్ షాట్ కోసం రెహమాన్ కొట్టిన బీజీఎం అందరినీ మెప్పించింది. చాలా రోజుల తరువాత మళ్లీ రెహమాన్ బీజీఎం సత్తా ఏంటో అందరికీ తెలిసి వచ్చింది. ఆల్రెడీ షూటింగ్ స్టార్ట్ కాక ముందే రెహమాన్ నుంచి మూడు పాటల్ని బుచ్చిబాబు రాబట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ పెద్ది ఆల్బమ్‌తో మరోసారి రెహమాన్ దేశ వ్యాప్తంగా ట్రెండ్ క్రియేట్ చేయబోతోన్నాడని సమాచారం. ఇంత వరకు రెహమాన్ సంగీతం మీద, బీజీఎం మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. కానీ పెద్ది ఫస్ట్ షాట్‌తో ఒక్కసారిగా అనుమానాలన్నీ పటా పంచలయ్యాయ్. ఈ పెద్ది చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

# హరి హర వీరమల్లు ఫ్యాన్స్ ఆవేదన



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హిస్టారికల్ అడ్వెంచర్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో సెట్స్ మీదకు వెళ్లిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రస్తుతం ఏఎం జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ లో ఏఎం రత్నం భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే అనేక విడుదల తేదీలను మార్చుకున్న ఈ చిత్రం.. మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి.

పవన్ కళ్యాణ్ అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్న సినిమా 'హరి హర వీరమల్లు'. సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా ఈ మూవీ గురించే చర్చలు జరుగుతున్నాయి. ఎప్పుడు రిలీజ్ అవుతుంది? షూటింగ్ ఎప్పుడు కంప్లీట్ అవుతుంది? పవన్ తిరిగి ఎప్పుడు సెట్స్ లో అడుగు పెడతారు? ప్రీ ప్రొడక్షన్ ఎక్కడి వరకూ వచ్చింది? అసలు చెప్పిన సమయానికి విడుదల అవుతుందా లేదా?.. ఇలా అనేక విషయాల మీద డిస్కషన్స్ జరుగుతున్నాయి.

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా 27' అనే వర్కింగ్ టైటిల్ తో 2020 జనవరిలో ఈ చిత్రాన్ని ప్రకటించారు. కొంత కాలానికి 'హరి హర వీరమల్లు' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. అయితే అనౌన్స్ మెంట్ వచ్చి ఐదేళ్లు దాటినా ఇంతవరకూ సినిమా విడుదల కాలేదు. కారణాలు ఏవైనా ఏళ్ల తరబడి నిర్మాణం జరుపుకుంటూనే ఉంది. ఈ గ్యాప్ లో డైరెక్టర్ క్రిష్ 'కొండపొలం' అనే మరో సినిమా పూర్తి చేసి రిలీజ్ చేశారు. వీరమల్లు నుంచి బయటకు వచ్చి 'ఘాటీ' అనే ఇంకో మూవీని విడుదలకు సిద్ధం చేశారు.

'హరి హర వీరమల్లు' సినిమా దర్శకత్వ బాధ్యతలను చేపట్టిన ఏఎం జ్యోతి కృష్ణ.. వీలైనంత త్వరగా ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేసారు. అయితే పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైంది. ఈ క్రమంలో ఎన్నో రిలీజ్ డేట్లు మారాయి. మార్చి 28న గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పి, వాయిదా వేసుకున్నారు. చివరగా మే 9న వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని ప్రకటించారు. కానీ ఈసారి కూడా పోస్ట్ పోన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని రూమర్స్ వస్తున్నాయి.

'హరి హర వీరమల్లు' పార్ట్-1 సినిమా మే 9న రిలీజ్ చేయటం కుదిరేపని పని కాదనే మాట సినీ వర్గాల్లో వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం.. ఎప్పుడు కాల్షీట్స్ ఇస్తారో క్లారిటీ లేకపోవడం వల్లనే ఈ పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం, మరో ఐదు పది రోజుల్లో పవన్ షూట్ లో పాల్గొనడానికి రెడీ అవుతున్నారట. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చెయ్యాలని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో మే మూడో వారంలో లేదా నెలాఖరున ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

ఎలా చూసుకున్నా 'హరి హర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కావడం కష్టమే అని తెలుస్తోంది. దీంతో పవన్ కళ్యాణ్ అభిమానులు నిరాశ చెందుతున్నారు. వీరమల్లు కంటే ముందు పోలవరం ప్రాజెక్ట్ కంప్లీట్ అవుతుందేమో అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలా వాయిదాలు వేసుకుంటూ పోతే, అసలు ఇలాంటి సినిమా ఒకటి ఉందనే సంగతి జనాలు మర్చిపోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోందని, వచ్చే నెల 9న ఎట్టిపరిస్థితుల్లోనూ రిలీజ్ చేస్తామని ఇటీవలే ప్రకటించారు.

# బర్త్‌డేకి డబుల్ ట్రీట్



సినిమా హీరోల పుట్టినరోజులంటే వాళ్ల ఫ్యాన్స్‌కి పండగే. ఆ రోజు తమ అభిమాన హీరోకి ఫ్లెక్సీలు కట్టి శుభాకాంక్షలు చెప్పడం, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ విషెస్ చెప్పడం చూస్తూనే ఉంటాం. తమ హీరో పుట్టినరోజు సందర్భంగా ఆయన నటించే సినిమాలకు సంబంధించి ఏవైనా అప్‌డేట్లు వస్తాయేమోనని ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఇక గాడ్ ఆఫ్ మాసెస్‌గా స్థిరపడి పోయిన నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వస్తుం దంటే ఆయన ఫ్యాన్స్‌కి పండగే. ఇటీవల వరుస హిట్లతో దూకుడుమీదున్న ఆయన 'అఖండ 2' లో నటిస్తూ బిజీగా ఉన్నారు. వచ్చే దసరాకు ఈ మూవీని రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించడంతో షూటిం గ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య నటించే సినిమాలపైనా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఆయన పుట్టినరోజైన జూన్ 10న 'అఖండ 2' అప్‌డేట్‌తో పాటు కొత్త ప్రాజెక్టులపై అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. టాలీవుడ్‌లో బాలయ్య, బోయపాటి కాంబో గురించి ఎంత చెప్పినా తక్కువే. సింహా, లెజెండ్, అఖండ... చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన వీరిద్దరు ఇప్పుడు 'అఖండ 2'తో రానున్నారు. 'అఖండ' బ్లాక్‌బస్టర్ కావడంతో దానికి సీక్వెల్‌గా వచ్చే 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీగా తెరకెక్కనున్న 'అఖండ 2' టీజర్‌ని బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసేందుకు బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. టీజర్ కోసం ప్రత్యేకంగా కొన్ని విజువల్స్ షూటింగ్ చేయగా.. గ్రాఫిక్ వర్క్ కూడా జోరుగా సాగుతోందట.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,